# ప్రతి ఒక్కరూ సీ విజిల్ యాప్ కలిగి ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతి ఒక్కరూ సీ విజిల్ యాప్ కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఆమె మాట్లాడుతూ 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగానికి అవకాశం ఉందన్నారు. నిబంధనల ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్‌లో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా


టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

వివరించారు. మద్యం నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్లు ఆలీం, కుసుమకుమారి, రాజకీయ పార్టీల నాయకులు బీఆర్ఎస్ నుంచి ఆనందరావు, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, సీపీఐ నుంచి సలిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### గుర్తుల కేటాయింపుల్లో నిబంధన తప్పనిసరి

నామినేషన్లు ఉపసంహరణ తదుపరి పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించినందున అభ్యర్థులకు గుర్తులు కేటాయింపుల్లో ఎన్నికల సంఘం నియమావళిని తూచా తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐడీవోసీ నుంచి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొరపాట్లకు తావులేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, కార్తీక్, శిరీష, మంగీలాల్, రాంబాబు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బృందం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 : మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సభ్యులు బుధవారం సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు అమలు తీరుతెన్నులపై పర్యవేక్షణ చేసి రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణిని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి రాష్ట్ర మెంబర్ ఎన్.రవికుమార్, సెంటర్ ఫర్ స్క్వేర్ ఫౌండేషన్ మెంబర్ విశాల్ నాయుడు, కో ఆర్డినేటర్లు మురళి, కార్తీక్, కొత్తగూడెం ఎంఈవో జుంకీలాల్, లక్ష్మీదేవిపల్లి మండల నోడల్ అధికారి ఎన్.శ్రీనివాస్, హైస్కూల్ హెచ్ఎం బాలాజీ, డిస్ట్రిక్ట్ రీసోర్స్‌పర్సన్లు ఎస్కే ఖాసీంపాషా, నాగేశ్వరరావు, టీచర్లు పాల్గొన్నారు.


మొక్కలను అందజేస్తున్న రవిబాబునాయక్

## మొక్కల బహుమతి

చుంచుపల్లి, నవంబర్ 15 : అప్పుడే పుట్టిన బిడ్డలకు డాక్టర్ల చేతుల మీదుగా బహుమతిగా మొక్కలను ఇచ్చే కార్యక్రమానికి బుధవారం మొక్కల రాజశేఖర్ శ్రీకారం చుట్టారు. కార్యక్రమాన్ని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబునాయక్ ప్రారంభించారు. బిడ్డల పేరు మీద తల్లిదండ్రులు మొక్కలు నాటాలని కోరారు. మూడ్ జయరాంనాయక్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మిట్టపల్లి శారద, వయస్సు :** 33సం॥లు, భర్త : మిట్టపల్లి నగేష్, **వృత్తి** : గృహిణి, **నివాసం :** ఇ.నెం.1-2-136/4, No.2 బస్తీ, ఇల్లందు గ్రా॥ మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిస్ట్రార్, జిల్లా సబ్ రిజిస్ట్రార్ ఇల్లందు మండలం, ఇల్లందు గ్రామ నెం. 2 బస్తీ పరిధిలో గల ఇ.నెం.1-2-136/4, **డాక్యుమెంట్ నెంబర్ : 569/2023** సర్వే నెం. 609 లో గల ఖాళీ స్థల విస్తీర్ణము : 64.7 చ॥గ॥,గల స్థిరాస్తి కి హద్దులు : **ఉత్తరం** : రమేష్ గారి ఇల్లు, **దక్షిణము :** ఎం.చందర్ గారి ఇల్లు, **తూర్పు** : రోడ్డు, **పడమర** : సుజాత గారి ఇల్లు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542


# ఎమ్మెల్యేగా వనమాను ఐదోసారి గెలిపించాలి

## వనమా అలేఖ్య


రోడ్‌షోలో పాల్గొన్న వనమా అలేఖ్య

పాల్వంచ, నవంబర్ 15 : కొత్తగూడెం నియోజకవర్గంలో ఇంతవరకు ఎవరు కూడా ఐదుసార్లు ఎమ్మెల్యే కాలేదని, కానీ వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం నియోజకవర్గానికి ఐదోసారి ఎమ్మెల్యే అయి చరిత్ర సృష్టిస్తారని ఆయన మనుమరాలు వనమా అలేఖ్య అన్నారు. బుధవారం పాత పాల్వంచలో యూత్ నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన అలేఖ్యకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, పాత పాల్వంచ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రోడ్‌షో చర్చిలైన్ గ్రౌండ్‌వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సొంత ఊరు పాత పాల్వంచ ప్రజలు మాకు అండగా ఉన్నారని, బంపర్ మెజార్టీతో ప్రతిసారి గెలిపిస్తున్నారని అన్నారు. పాత పాల్వంచలో సెంటర్ నుంచి బొడ్రాయి వరకు వేసిన డబుల్ బీటీ రోడ్డు, సెంటర్‌లో బస్టాప్, కొత్తగా నిర్మించిన పశు ఆస్పత్రి, పెద్దబడి స్కూల్‌లో అదనపు తరగతుల నిర్మాణం ఇవన్నీ వనమా చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. రానున్నరోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ బలపర్చిన వనమా కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వనమా మనీషా, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు బత్తుల మధుచంద్, యూత్ నాయకులు ఫరీద్, తంబళ్ల నాగసత్యం, రెడ్డి మల్ల మణికంఠ, వాసుమల్ల రాంబాబు, ధర్మరాజుల శంకర్, దేవుడు సాయి, బర్ల అన్వేష్, కంచర్ల రామారావు, పెద్దలు ముక్కేవి రంగమ్మ, లింగమర్ల రాజ్యలక్ష్మి, సునీత, శ్రీదేవి, తిరుపతమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.





**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**PLOT FOR SALE**



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కే ఓటేయ్యండి

## ఇంటింటి ప్రచారంలో పార్టీ శ్రేణులు


మెడికల్‌కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తాండ్ర నరసింహారావు

భద్రాచలం, నవంబర్ 15 : భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని మెడికల్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు తాండ్ర నరసింహారావు, రేపాక పూర్ణ చంద్రరావు, దుద్దుకూరి సాయి బాబా, దారపునేని రాంబాబుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రవికుమార్, సంధ్య, వెంకట్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల బరిలో 95 మంది

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): భద్రాద్రి జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాల నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేదెవరో తేలింది. బుధవారం ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ల ఉప సంహరణ పర్వం ముగిసింది. ఐదు నియోజకవర్గాల నుంచి 136 మంది మొత్తం 211 నామినేషన్లు దాఖలు చేయగా అధికారులు 13న జరిగిన స్క్రూట్నీలో 16 మంది నామినేషన్ల పత్రాలను తిరస్కరించారు. దీంతో 120 మంది పత్రాలు పక్కా అని తేలింది. మిగిలిన వారిలో బుధవారం 25 మంది తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల బరిలో 95 మంది నిలిచారు. పినపాక నియోజకవర్గం నుంచి 18 మంది, భద్రాచలం నుంచి 13 మంది, కొత్తగూడెం నుంచి 30, అశ్వారావుపేట నుంచి 14, ఇల్లందు నుంచి 20 అభ్యర్థులు బరిలో ఉన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616